# SREE CHAITANYA COLLEGE OF ENGINEERING

Lmd Colony Karimnagar

**DEPARTMENT OF COMPUTER SCIENCE & INFORMATION TECHNOLOGY**

## PRESS COVERAGE ON MOBILE APP WORKSHOP

Date:07-08-2014

### నేడు శ్రీ చైతన్యలో మొబైల్ వర్కుషాపు ప్రారంభం

**తిమ్మాపూర్ టీ మీడియా):** శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో మొబైల్ ఆఫ్ డెవలప్‌మెంట్‌పై గురువారం నుంచి మూడు రోజుల పాటు వర్కుషాపును నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు. ఈ వర్కుషాపులో శ్రీ చైతన్య కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్, శ్రీ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ కళాశాలలో 3వ, 4వ సంవత్సరం చదువుతున్న సీఎస్ఈ, ఐటీ, ఈసీఈ, విద్యార్థులు హాజరుకావాలని ప్రిన్సిపాల్ చ లం తెలిపారు. ఈ వర్కుషాపును సీఎస్ఈ, ఐ టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. కార్యక్రమంలో వర్కుషాపు కో అర్డి నేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

### మొబైల్ ఆప్ వర్క్‌షాప్ నేటి నుంచి

**ఎల్.ఎం.డి.:** తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య యంత్ర కళాశాలలో కంప్యూటర్ సైన్స్, ఐటీ విభాగాల సంయుక్తాధ్వర్యంలో 'మోబైల్ ఆప్ డెవలప్‌మెంట్' వర్క్‌షాప్‌ను గురువారం నుంచి ప్రారంభిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి ముద్దసాని రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే వర్క్‌షాప్‌కు శ్రీ చైతన్య యంత్ర కళాశాలలకు చెందిన 3,4 సంవత్సరాల్లో చదువుతున్న సీఎస్ఈ, ఐటీ, ఈసీఈ విద్యార్థులు అర్హులని కళాశాల ప్రధానాచార్యుడు ఆర్‌వీఆర్‌కే చలం తెలిపారు. హెచ్‌వోడీ సతీష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

### శ్రీచైతన్యలో నేడు మొబైల్ ఆప్ వర్క్‌షాప్ ప్రారంభం

**తిమ్మాపూర్:** మండలంలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధ్వర్యంలో మూడు రోజుల మొబైల్ ఆప్ వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నట్లు కళాశాల సెక్రటరీ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు. వర్క్‌షాప్ గురువారం ప్రారంభమై శనివారం వరకు కొనసాగుతుందని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ చైతన్యలోని రెండు ఇంజినీరింగ్ కళాశాలల్లో తృతీయ, ఫైనలియర్ సీఎస్ఈ, ఐటీ, ఈసీఈ విద్యార్థులు పాల్గొనవచ్చని ప్రిన్సిపాల్ ఆర్‌వీఆర్‌కే చలం వివరించారు.